# 16 వ అధ్యాయము

# క్రీస్తు యొక్క స్వస్థత పరిచర్య

యేసు దైవకుమారుడు గనుకనే అనేక అద్భుత కార్యములు చేయగలిగాడు లేక అనేక మందిని స్వస్థత పరిచాడు అని అనుకుంటుంటారు. కాని మనము పరిశుద్ధ లేఖనములు జాగ్రత్తగా పరిశీలన చేస్తే ఆయన దేవుని కుమారుడు అయినప్పటికి భూమి మీద ఆయన చేసిన సేవ యంతటలో ఆయన తనకు తాను పరిమితులు కలిగివున్నట్లు కనుగొనగలము. యేసు ఒకసారి చెప్పారు కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తర మిచ్చాడు, "తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో అదేకాని తనంతట తాను ఏదియు చేయనేరడు. ఆయన వేటిని చేయునో వాటినే కుమారుడును అలాగే చేయును" (యోహాను 5:19). యేసు చాల మితముగా మరియు తన తండ్రిమీద ఆధారపడినట్లుగా మనకు తేటగా కనిపిస్తున్నది.

పౌలు చెప్పిన ప్రకారము యేసు మానవరూప మెత్తినపుడు "ఆయన తనకు తాను రిక్తునిగా" చేసుకున్నాడు, అనగా దేవునిగా తనకు మునుపు ఉన్నవన్ని విడిచిపెట్టు కున్నాడు:

> యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్ట కూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను ***తానే రిక్తునిగా*** చేసికొనెను (ఫిలిప్పీ 2:5-7).

దేనినుండి "తను రిక్తునిగా" చేసుకొన్నాడు? ఆయన దైవత్వాన్ని కాదు. ఆయన పరిశుద్ధతను కాదు. ఆయన ప్రేమను కాదు. అది బహుశా అయన విడిచి పెట్టింది అద్వితీయమైనశక్తి అయి ఉంటుంది. ఆయన మానవునిగా ఉన్నప్పుడు సర్వాంతర్యామిగా కూడా లేడు (అనగా ప్రతిచోట ఆయన కనబడతాలేడు). అదేవిధంగా ఆయన అనంత జ్ఞానియై ఉండలేదు. ఆయన అత్యంత శక్తి గలిగిన వానిగా లేడు. యేసు మానవుడయ్యాడు. ఆయన పరిచర్యలో పరిశుద్ధాత్మచేత అభిషేకించబడిన వ్యక్తిగానే పనిచేసాడు. నాలుగు సువార్తలు మనము జాగ్రత్తగా పరిశీలన చేసినట్లయితే ఆయన పరిచర్య ఈవిధంగా తెలుస్తుంది.

ఉదాహరణకు మనము ఒక ప్రశ్న అడగవచ్చు ***యేసు దైవ కుమారుడయినట్లయితే అయన తన ముప్పదివ యేటలో తన పరిచర్య ప్రారంభిస్తుండగా పరిశుద్ధాత్ముని చేత ఎందుకు అభిషేకించబడవలసి వచ్చింది***? దేవుడే దేవుని చేత ఎందుకు బాప్తిస్మము పొందవలసి వచ్చింది?

యేసు ఈ లోక పరిచర్య కొరకు అభిషేకించబడునిమిత్తము పరిశుద్ధాత్మ చేత బాప్తిస్మము పొందవలసి వచ్చింది. అందుకనే బాప్తిస్మము పొందిన వెంటనే యేసు ఈ మాటలు బోధించినట్లుగా వాక్యంలో చూస్తున్నాము, "ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది **ఆయన నన్ను**

**అభిషేకించెను**. సువార్త ప్రకటించుటకు... చెరలో నున్న వాటిని విడుదల చేయుటకు..." (లూకా 4:18)

అందుకే పేతురు కూడ ఈవిధంగా బోధించాడు, "అదేమనగా ***దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే***. దేవుడాయనకు తోడైయుండెను గనుక అయన మేలు చేయుచు, అపవాది చేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించు చుండెను" (అపో10:38).

అందుకనే యేసు ముప్పది సంవత్సరములు నిండువరకు మరియు పరిశుద్ధాత్మ చేత అభిషేకం పొందువరకు అయన స్వస్థతలు చేయలేదు. ఇరువది అయిదు సంవత్సరముల వయసప్పుడు కూడ యేసు దేవుని కుమారుడేనా? అవును తప్పకుండ. మరి ఎందుకని యేసు ముప్పది సంవత్సరముల వరకు అద్భుతాలు చేయలేదు? ఎందుకంటే దేవునిగా తను కలిగియున్న ఆ అద్వితీయమైన శక్తి నుండి యేసు తనకు తాను రిక్తునిగా చేసుకున్నాడు. కావున మరల ఆశక్తి పొందుటకు ఆయన కొంతకాలం వేచి వుండవలసి వచ్చింది.

## యేసు మానవునిగానే ఆత్మచేత అభిషేకించబడిన వ్యక్తిగా పరిచర్య చేసాడన్నదానికి మరికొన్ని నిరూపణలు.

మనము జాగ్రత్తగా సువార్తలు పరిశోధించి చదివిన యెడల మనం యేసు కొన్నిసార్లు అసాధారణమైన శక్తివున్నట్లు మరొకసారి శక్తిలేనట్లుగా కనిపిస్తున్నది. వాస్తవానికి కొన్నిమారులు యేసు సమాచారము సేకరించుట కొరకు ఇతరులను ప్రశ్నించి తెలుసుకునేవాడు.

ఉదాహరణకు, బావివద్ద ఉన్న సమరయ స్త్రీతో, నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడున్న వాడు నీ పెని మిటి కాదు అని యేసు చెప్పారు (యోహాను 4:17-18). ఈ విషయాలన్ని యేసు ప్రభువుకు ఎలా తెలుసు? ఆయన దేవుడేనా లేక దేవుడు అనంతజ్ఞాని సమస్త మెరిగిన వాడనా? లేదు ఇదే వాస్తవమైతే ఆయన తనకున్న శక్తిని ఎప్పుడు ప్రదర్శించేవాడు. ఆయన దేవుడైనప్పటికి దేవునికి సమస్తము ఎరిగినప్పటికి యేసు అనంత జ్ఞానాన్ని విడిచిపెట్టుకున్నాడు. ఆయన మానవవతారం ఎత్తినప్పుడు యేసుకు సమరయ స్త్రీ దాంపత్య జీవిత చరిత్ర తెలుసు. ఎందుకనగా ఆ సమయంలో పరిశుద్ధాత్మ చేత ఆత్మ ననుసరించిన "జ్ఞాన వాక్యమను వరము" ఆయన కియ్యబడింది. అదే వర్తమాన కాలము గురించి మరియు భూతకాలం గురించి తెలుసుకునే శక్తిసామర్థ్యము. (ఆత్మవరముల గురించి వివరముగా మరొక అధ్యాయములో చదువుకుందాము).

యేసు అన్నివేళలా అన్నివిషయములు ఎరుగునా? లేదు తెలియదు. రక్త స్రావము కలిగిన స్త్రీ యేసు చెంగును విశ్వాసముతో ముట్టినప్పుడు "నన్ను ఎవరు ముట్టినది" అని అడిగారు (మార్కు 5:30). మార్కు 11:13లో చూస్తే, "యేసు అంజూరపు చెట్టును దూరమునుండి చూచినప్పుడు దాని మీద ఏమైనను దొరకునేమో అని చెట్టు యొద్దకు వచ్చెను."

యేసుని ఏవరు ముట్టుకున్నారో ఎందుకు తెలియలేదు. ఆయనకు అంజూరపు చెట్టుకి అంజూరపు పండు ఉన్నవా లేవా ఎందుకు తెలియలేదు? ఎందుకనగా ఆయన

పరిశుద్ధాత్ముని యొక్క ఆత్మవరములతో అభిషేకించబడిన వ్యక్తిగా పరిచర్యచేసాడు. ఆత్మ సంబంధమైన వరములు దేవుని చిత్తాను సారముగానే జరిగించబడును (1 కొరింధి 12:11 హెబ్రీ 2:14). పరిశుద్ధాత్మ చేత జ్ఞానవాక్యమను వరమును ఆత్మ చిత్తాను సారముగా అనుగ్రహింపబడక పోయినట్లయితే అసాధారణమైన విషయాలు యేసుకు తెలియవు.

యేసు స్వస్థత పరిచర్య విషయంలో కూడ ఇదే వాస్తవము. మనము వాక్యంలో చూస్తే యేసు అందరిని అన్నిసార్లు స్వస్థత పరచలేక పొయాడు. ఉదాహరణకు మార్కు సువార్తలో మనం చదివినట్లయితే యేసు నజరేతు పట్టణమునకు వచ్చినప్పుడు ఆయన ఊహించిన కార్యములన్నిటిని సాధించలేక పోయాడు.

> ఆయన అక్కడనుండి బయలుదేరి స్వదేశమునకు రాగా, ఆయన శిష్యులు ఆయనను వెంబడించిరి. విశ్రాంతి దినము వచ్చినప్పుడు ఆయన సమాజ మందిరములో బోధింప నారంభించెను. అనేకులు ఆయన బోధవిని ఆశ్చర్యపడి ఈ సంగతులు ఇతనికి ఎక్కడ నుండి వచ్చెను? ఇతనికియ్యబడిన ఈజ్ఞాన మెట్టిది? ఇతని చేతులవలన ఇట్టి అద్భుతములు చేయబడుచున్నవి? ఇదేమి? ఇతడు మరియ కుమారుడు కాడా? ఇతడు యాకోబు, యోసే, యూదా, సీయోనులను వారి సహోదరుడగు వడ్లవాడు కాడా? ఇతని సోదరీమణులందరు మనతోనున్నారు కారా? అని చెప్పుకొనుచు, ఆయన విషయమై అభ్యంతరపడిరి. అందుకు యేసు ప్రవక్త తన దేశములోను తన బంధువులలోను తనయింటి వారిలోను తప్ప మరి ఎక్కడను ఘనహీనుడు కాడని చెప్పెను. అందువలన కొద్దిమంది రోగుల మీద చేతులుంచి వారిని స్వస్థపరచుట తప్ప మరి ఏ అద్భుతమును ఆయన అక్కడ చేయజాలక పోయెను. అయన వారి అవిశ్వాసమునకు అశ్చర్య పడెను (మార్కు 6:1-6).

ఇక్కడ మనం జాగ్రత్తగా గమనించినట్లయితే మార్కు యేసు అద్భుతములు ***చేయలేడు*** అని చెప్పుట లేదు గాని ఆయన చేయజాలక పోయాడు అని వ్రాస్తున్నాడు. ఎందుకంటే వారి అవిశ్వాసమును బట్టి వారు యేసును పరిశుద్ధాత్మ చేత అభిషేకించబడిన దైవకుమారునిగ అంగీకరించలేదు గాని కేవలం ఒక వడ్లవాని కుమారునిగానే అంగీకరించారు. యేసు ప్రభువు చెప్పిన విధంగానే, "ప్రవక్త తన దేశములోను తన బంధువులలోను తన ఇంటివారిలోను తప్ప మరి ఎక్కడను ఘనహీనుడు కాడని చెప్పెను" (మార్కు6:4). అందుకు ఫలితంగా ఆయన చేయగలిగింది కేవలం కొంతమంది అనారోగ్యాలతో ఉన్నవారిని మాత్రం స్వస్థపరచ గలిగాడు. యేసుకు ఎక్కడైన అద్భుతాలు చేయాలంటే స్వస్థత పరచాలంటే అది ముందుగా అతను స్వదేశములో పట్టణములో అద్భుతాలు చేయాలని కోరుకుంటాడు. కాని పరిశుద్ధ లేఖనములు ఆ విధంగా చేయలేకపోయాడని బోధిస్తున్నవి.

## లూకా సువార్తనుండి ఇంకా లోతైన వెలుగు.

యేసు ప్రధానంగా రెండు పద్ధతులలో స్వస్థ పరిచాడు. దేవుని వాక్యం బోధించెను. రోగులు స్వస్థపడతారు అనే విశ్వాసమును వారిలో ప్రోత్సహించాడు. (2) పరిశుద్ధాత్మ చిత్తానుసారంగా "స్వస్థతావరం" ద్వారా యేసు రెండు కారణాల వలన ఆయన స్వస్థత పరిచర్య పరిమితిగా వున్నది (1) రోగి అవిశ్వాసము వలన (2) "స్వస్థత వరము" ద్వార పరిశుద్ధాత్మ చిత్తానుసారముగా తన కార్యములు జరిగించున్నాడు.

యేసు స్వగ్రామములో ఎక్కువ మంది ప్రజలు ఆయన్ని విశ్వసించలేదు. అనేక గ్రామాలలో యేసు స్వస్థత పరుస్తున్నాడు అని విన్నారు కాని ఆయన యందు విశ్వాసముంచలేదు. కాబట్టి ఆయన స్వగ్రామములో ఉన్న రోగులను స్వస్థత పరచలేక పోయాడు. ఎందుకంటే అయనలో స్వస్థత పరిచేశక్తి వున్నదని వారు నమ్మలేక పోయారు. యేసుకి పరిశుద్ధాత్ముడు "స్వస్థతవరము" అనుగ్రహించలేదు నజరేతులో కారణం ఎవ్వరికి తెలియదు.

లూకా మనకు ఎక్కువ వివరాలిస్తున్నాడు మార్కు కన్న అసలు నజరేతులో జరిగిన విషయం వివరంగా వ్రాస్తున్నాడు.

> తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. తనవాడుక చొప్పున విశ్రాంతి దినమందు సమాజ మందిరములోనికి వెళ్ళి చదువుటకై నిలుచుండగా ప్రవక్తయైన యెషయా గ్రంథము విప్పగా ప్రభువు ఆత్మ నామీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, ప్రకటించుటకును నలిగిన వారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు. అని వ్రాయబడిన చోటు ఆయనకు దొరికెను. అయన గ్రంథము చుట్టి పరిచారకునికిచ్చి కూర్చుండెను. సమాజమందిరములో నున్న వారందరు అయనను తేరిచూడగా ఆయన నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను. అప్పుడందరును ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచు ఆయన నోటనుండి వచ్చిన దయగల మాటల కాశ్చర్యపడి ఈయన యోసేపు కుమారుడు కాడా? అని చెప్పుకొనుచుండగా (లూకా 4:16-22)

యేసు తన ప్రేక్షకులందరు ***అయనే*** యెషయా ప్రవచనములో ప్రవచించబడిన అభిషిక్తుడని వారందరు నమ్మాలని ఆశించాడు. వారందరు అయన్ని విశ్వసించి నమ్మి ఆయన అభిషేక దీవెనలన్ని లేక సహాయములన్ని వారు పొందాలనుకున్నాడు. యెషయా చెప్పిన ప్రకారము చెరలోనున్న వారిని విడుదల చేయుట, గ్రుడ్డివారికి చూపునిచ్చుట ఇవన్నియు

శారీరక స్వస్థత గురించి చెప్పుచున్నవి.[59] ఆయన మంచివాక్కు చాతుర్యముగల వాడని మంచి అభిప్రాయమున్నను వారు యోసేపు కుమారుడు ఒక ప్రత్యేకమైన వ్యక్తి అని నమ్మలేక పోయారు. యేసు వారికి ఈ విధంగా సమాధానమిచ్చాడు.

> ఆయన వారిని చూచి, వైద్యుడా నిన్ను నీవే స్వస్థపరచు కొనుము అను సామెత చెప్పి కపెర్న హూములో ఏ కార్యములు నీవు చేసితివని మేము వింటిమో ఆ కార్యములు ఈ నీ స్వదేశమందును చేయుమని మీరు నాతో నిశ్చయముగా చెప్పుదురనెను మరియు అయన ఏ ప్రవక్తయు స్వదేశమందు హితుడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (లూకా 4:23-24).

కపెర్న హూములో చేసిన కార్యములు జనులు వినినవి ఇక్కడ కూడ యేసు చేస్తాడని ఎంతగానో ఎదురు చూసారు. వారు చూపిన వైఖరి విశ్వాసముతో కాదు. వారి అవిశ్వాసము వలన యేసు అక్కడ ఎక్కువ స్వస్థతలు మరియు అద్భుత కార్యములు చేయలేకపోయెను.

## నజరేతులో యేసు ఎదుర్కొన్న మరొక అవరోధము

నజరేతు జనులకు యేసు పరిశుద్ధాత్మ చిత్తానుసారముగా ఆయనకు ఇయ్యబడిన స్వస్థతా వరముచే ఎక్కువ కార్యములు చేయకుండ కట్టివేయ బడ్డాడని మనకు బయలు పరచబడెను.

> ఏలీయా దినములయందు మూడేండ్ల ఆరునెలలు ఆకాశము మూయబడి దేశమందంతటను గొప్పకరవు సంభవించినప్పుడు ఇశ్రాయేలులో అనేక మంది విధవరాండ్రుండినను ఏలీయా సీయోనులోని సారెపతు అను ఊరిలో ఉన్న యొక విధవరాలి యొద్దకేగాని మరి ఎవరి యొద్దకును పంపబడలేదు, మరియు ప్రవక్తయైన ఎలీషా కాలమందు ఇశ్రాయేలులో అనేక కుష్ఠ రోగులుండినను సిరియ దేశస్థుడైన నయమాను తప్ప మరి ఎవడును శుద్ధినొంద లేదని నేను మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (లూకా 4:25-27).

యేసు చెప్పే ముఖ్యమైన విషయమేమనగా ఏలీయా ఇష్టము వచ్చిన వారికి ఆయన నూనె మరియు పిండి అధికము చేయలేకపోయాడు. ఆ మూడు సంవత్సరాల కరవు సమయములో (1 రాజులు 17:9-16) ఎంతో మంది విధవరాండ్రు ఇశ్రాయేలీయులలో ఆకలితో అలమటిస్తున్నప్పటికి దేవుని ఆత్మ ఏలీయాను అభిషేకించి ఒక ప్రత్యేకమైన స్త్రీకి సహాయము

---

[59] ఇదంతయూ శారీరక స్వస్థతను సూచిస్తున్నది. లేఖనములలో "అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయనకు మేలుచేయుచు, అపవాదిచేత పీడించబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను" (అపొ 10:38) అని ఉన్నట్లుగా, అనారోగ్యం అనునది "పీడించబడుట"గా భావించబడుతోంది

చేయమని నడిపించాడు. ఆమె ఇశ్రాయేలీయురాలు కూడకాదు. అలాగునే ఎలీషా నయమానుని తప్ప ఆప్రాంతములో అనేక మంది కుష్ఠివ్యాధి గలవారు ఉన్నప్పటికిని ఎలీషాకు ఇష్టము వచ్చిన వారిని స్వస్థ పరచలేక పోయాడు. ఎలీషా తన ఇష్టానుసారంగా చేయగలిగితే నయమాను అను ఒక విగ్రహారాధికుడిని స్వస్థపరచక ముందు తన సోదరులైన ఇశ్రాయేలీయులను స్వస్థత పరచేవాడు (2 రాజులు 5:1-14).

ఏలీయా, ఎలీషా ఇద్దరూ ప్రవక్తలే ఈ మనుష్యలిద్దరు పరిశుద్ధాత్మచేత అభిషేకించ బడ్డారు. పరిశుద్ధాత్మ చిత్తానుసారముగా వీరికి ఆత్మీయ వరాలివ్వబడినవి. దేవుడు ఏలీయాను మరొక విధవరాలి యొద్దకు ఎందుకు పంపించలేదు?

దేవుడు ఏలీషాను మరొక కుష్ఠి వ్యాధి గలవారిని స్వస్థత పరచుటకు ఎందుకు ఉపయోగించుకోలేదు? దేవునికి తప్ప మరెవ్వరికి తెలియదు.

పాత నిబంధనలో ఉన్న ఈ రెండు కథలు, ప్రతి కుష్ఠివ్యాధి గలవాని స్వస్థపరచుట లేక ఆపదలో ఉన్న విధవరాలి అవసరత తీర్చుట దేవునికి ఇష్టములేదు అని నిరూపించుటలేదు. ఇశ్రాయేలీయులలో దుర్మార్గుడైన రాజు ఆహాబు తన పాపములు చెప్పుకొని పశ్చాత్తాప పడినట్లయితే వారు ఏలీయా కాలంలో ఇశ్రాయేలీయులకు వచ్చిన కరవును అంతం చేసుకో గలిగేవారు. ఆ కరవే దేవుని తీర్పు. దేవుడు ఇచ్చిన నిబంధన వాగ్దానమును నమ్మి విశ్వసించినట్లయితే ఇశ్రాయేలులో ఉన్న కుష్ఠి వ్యాధిగల వారందరు స్వస్థత పడేవారు.

యేసు కూడా తను ఏలీయా, ఎలీషా వలె కట్టివేయడ్డారు అని నజరేతులో ఉన్న ప్రజలకు నిరూపించాడు. కొన్ని కారణాలవలన పరిశుద్ధాత్మ దేవుడు యేసుకు నజరేతులో స్వస్థత వరాలివ్వలేదు. ఆ కారణముచేత మరియు వారి అవిశ్వాసము వలన యేసు తనస్వంత ఊరైన నజరేతులో ప్రత్యేకమైన అద్భుత కార్యములు చేయలేక పోయాడు.

## యేసు కలిగిన "స్వస్థతావరం" పైన ఒక పరిశీలన

నాలుగు సువార్తలు జాగ్రత్తగా పఠనము చేసినట్లయితే యేసు చేసిన స్వస్థతలలో అద్భుతములు చాలవరకు ఆయన స్వస్థతా వరము వలన కాదుగాని వారి విశ్వాసము వలన అని వాక్యంలో చూస్తున్నాము. రెండు విధానాల స్వస్థతలు వాటి వ్యత్యాసములు ఉదాహరణలతో గమనిద్దాము. ముందుగా బేతెస్థ కోనేటి యొద్ద ఉన్న ఊచకాలు చేతులు గల వాని అనుభవము చరిత్ర చదువుకుందాము. తన విశ్వాసము బట్టి స్వస్థత పొందలేదు గాని యేసు "స్వస్థతా వరము" వలన అతను స్వస్థత పొందాడు.

> యెరూషలేములో గొఱ్ఱెల ద్వారము దగ్గర హెబ్రీ భాషలో బేతౌస్థ అనబడిన యొక కోనేరు కలదు. దానికి అయిదు మంటపములు కలవు. ఆయా సమయములకు దేవదూత కోనేటిలో దిగి నీళ్ళు కదలించుట కలదు. నీరు కదలింపబడిన పిమ్మట మొదట ఎవడు దిగునో వాడు ఎట్టి వ్యాధి గలవాడైనను బాగుపడును, గనుక ఆమంటపములలో రోగులు, గ్రుడ్డివారు, కుంటివారు, ఊచకాలు

చేతులు గలవారు, గుంపులుగా పడియుండిరి. అక్కడ ముప్పది యెనిమిది ఏండ్లనుండి వ్యాధిగల యొక మనుష్యుడుండెను, యేసు వాడు పడియుండుట చూచి, వాడప్పటికి బహుకాలము నుండి ఆస్థితిలో నున్నాడని యెరిగి స్వస్థపడ గోరుచున్నావా అని వాని నడుగగా, ఆ రోగి "అయ్యా నీళ్ళు కదిలింపబడినప్పుడు నన్ను కోనేటిలోనికి దించుటకు నాకు ఎవడును లేడు గనుక నేను వచ్చునంతలో మరియొకడు నాకంటే ముందుగా దిగునని" ఆయనకు ఉత్తరమిచ్చెను. యేసు "నీవులేచి నీ పరుపెత్తుకొని నడువుమని" వానితో చెప్పగా వెంటనే వాడు స్వస్థత నొంది తన పరుపెత్తికొని నడిచెను (యోహాను 5:2-9).

ఈ మనుష్యుడు స్వస్థత పొందాడు విశ్వాసము ద్వార కాదుగాని దేవుని "స్వస్థత వరము" వలన అని మనకెలా తెలుసు? అందుకు చాల నిదర్శనాలు ఉన్నవి.

ముందుగా గమనిస్తే ఈ వ్యక్తి యేసును విశ్వసించలేదు గాని, యేసే ఆ వ్యక్తిని బేతెస్థ కోనేటి వద్ద కనుగొన్నాడు. ఒకవేళ ఈవ్యక్తి యేసును చూడగోరిన యెడల అతనికి విశ్వాసమున్నట్లు అది ఒక నిదర్శనమౌతుంది.

రెండవదిగా యేసు నీ విశ్వాసము నిన్ను స్వస్థత పరచింది అని చెప్పలేదు. సాధారణంగా ఇతర రోగులకు చెప్పినట్లుగా ఈ వ్యక్తికి మాత్రం చెప్పలేదు.

మూడవదిగా స్వస్థపడిన వ్యక్తిని యూదులు నిన్ను "ఎవరు స్వస్థత పరిచారు" అని ప్రశ్నించగా ఆ వ్యక్తి నన్ను స్వస్థ పరచిన వ్యక్తి ఎవరో నాకు తెలియదని సమాధానమిచ్చాడు. కనుక యేసు మీద అతనికున్న విశ్వాసముచేత అతను స్వస్థతపొందాడు. ఆయన దేవునికి అనుగ్రహింపబడిన "స్వస్థత వరము" ద్వార మరియు ఆత్మ చిత్తాను సారముగా ఇది జరిగినదని ఇది చాల తేటగ కనిపిస్తుంది.

ఇక్కడ మనం మరొక విషయం గమనించాలి. అనేక మంది రోగులు ఆ నీళ్ళు కదిలింపబడుటకు ఎదురు చూస్తున్నారు. అయినప్పటికీ యేసు అవ్యక్తిని మాత్రమే ప్రత్యేకంగా స్వస్థత పరిచాడు. ఎందుకని? సమాధానం నాకు తెలియదు. ఈ సంఘటన యేసుకు కొంతమంది రోగులు గానే ఉండి పోవాలని దేవుని ఇష్టం కాదు అని నిరూపించబడింది. ఎవరైన విశ్వాసము ద్వార స్వస్థత పొందుతారు. కాని ఈ ఒక్క వ్యక్తి అసాధారణముగా స్వస్థపరచ బడ్డాడు. అక్కడున్న రోగుల దృష్టి యేసువైపుకు మళ్ళించుటకు మరియు ఎవరైతే విశ్వసిస్తారో వారిని ఆయన స్వస్థపరచును అన్నది తెలుపుటకు ఈ అద్భుతం జరిగివుంటుంది.

అనేకమార్లు "స్వస్థతా వరములు" ఉన్నవారిని "సూచక క్రియలు" చేసేవారు అని కూడ అంటారు. అంటే ఈ స్వస్థతలు యేసు వైపుకు ఆకర్షింపబడుటకు చేయబడినవంటారు. అందుకనే క్రొత్త నిబంధనలో ఫిలిప్పు వంటి సువార్తికులు అనేక "స్వస్థతా వరాలు" ఇవ్వబడినవి ఎందుకనగా వారు చేసిన అద్భుతాలు వారు ప్రకటిస్తున్న సువార్తవైపుకు వారిని ఆకర్షించినట్లుగా

మనం (అ.కా 8:5-8).

రోగములో ఉన్న క్రైస్తవులు ఎవరో “స్వస్థతావరాలున్న” వారు వచ్చి స్వస్థత పరుస్తారు అని ఎదురు చూడకూడదు, ఎందుకంటే అటువంటి వరముగలవారు రాకపోవచ్చును. స్వస్థత అనేది యేసునందు విశ్వాసం వుంచటం ద్వార జరుగుతుంది, మరియు ప్రతిఒక్కరు స్వస్థతావరం వలన స్వస్థతపొందలేనప్పటికీ ప్రతి ఒక్కరూ వారి విశ్వాసము వలన స్వస్థతపొందుతారు. సంఘంలో ఈ వరాలు వుండుట వలన అవిశ్వాసులు స్వస్థతపొంది తద్వార వారు సువార్త వైపుకు ఆకర్షింపబడతారు.

## విశ్వాసములో స్వస్థత పొందిన వ్యక్తి ఉదాహరణ

బర్తిమయి గ్రుడ్డివాడు యేసునందు విశ్వాసముంచుట వలన స్వస్థత పొందాడు. ఈ అనుభవము మార్కు సువార్తలో చదువుదాము.

వారు యెరికో పట్టణమునకు వచ్చిరి. ఆయన తన శిష్యులతోను బహు జనసమూహముతోను యెరికోనుండి బయలుదేరి వచ్చుచుండగా తీమయి కుమారుడగు బర్తిమయి యను గ్రుడ్డి బిక్షకుడు త్రోవ ప్రక్కను కూర్చుండెను. ఈయన నజరేయుడైన యేసు అని వాడు విని “దావీదు కుమారుడా యేసూ నన్ను కరుణింపుమని” కేకలు వేయ మొదలు పుట్టెను. ఊరకుండుమని అనేకులు వానిని గద్దించిరి గాని వాడు - దావీదు కుమారుడా, నన్ను కరుణింపుమని మరి ఎక్కువగా కేకలు వేసెను. అప్పుడు యేసు నిలిచి వానిని పిలువుడని చెప్పగా వారా గ్రుడ్డివానిని పిలిచి ధైర్యము తెచ్చుకొనుము, ఆయన నిన్ను పిలుచుచున్నాడు, లెమ్మని వానితో చెప్పిరి అంతటవాడు బట్టను పారవేసి దిగ్గున లేచి యేసు నొద్దకు వచ్చెను. యేసు “నేను నీకేమి చేయగోరుచున్నావని” వానినడుగగా ఆగ్రుడ్డి వాడు “బోధకుడా నాకు దృష్టి కలుగజేయుమని” అయనతో అనెను. అందుకు యేసు “నీవు వెళ్ళుము, నీ విశ్వాసము నిన్ను స్వస్థ పరచెనని” చెప్పెను. వెంటనే వాడు త్రోవను ఆయన వెంట చూపుపొంది వెళ్లెను (మార్కు 10:46-52).

యేసు ప్రభు బర్తిమయిని వెతకలేదు అన్నది ముందు గమనించాలి. (బేతెస్థ కొలను దగ్గరవున్న మనిషి పట్ల జరిగినదానికి ఇది పూర్తిగా విరుద్ధంగా వున్నది). వాస్తవంగా యేసు అతని పక్కనుంచి వెళుతున్నారు, మరియు బర్తిమయి గనుక అక్కడ అరవకపోయివుంటే యేసు వెళ్తూనే వుండేవారు, అప్పుడు బర్తిమయి స్వస్థతపడేవాడు కాడు.

ఇప్పుడు దాని గురించి ఆలోచించండి. బర్తిమయి అక్కడే కూర్చుని తనలో, “నేను స్వస్థపడటం యేసు చిత్తమైతే, ఆయన ఇక్కడికి వచ్చి నన్ను స్వస్థపరుస్తాడు” అని అనుకున్నట్లయితే ఏమిజరిగివుండేది? అతను స్వస్థపడటం దేవుని చిత్తమని ఈ కథ స్పష్టంగా చెబుతున్నప్పటికీ బర్తిమయి ఎప్పటికి స్వస్థపడివుండే వాడు కాదు. బర్తిమయి విశ్వాసాన్ని సూచించే మొదటి గుర్తు ఏమిటంటే, అతను యేసును చూచి బిగ్గరగా అరిచాడు.

రెండవది బర్తిమయి తనని అరవకుండా చేస్తునందుకు నిరుత్సాహపడలేదు. ప్రజలు అతన్ని ఊరకుండుమని చెబుతున్నప్పటికీ అతడు, “మరియెక్కువగా” కేకలు వేసాడు (మార్కు

10:48). ఇది అతని విశ్వాసాన్ని తెలుపుతోంది.

మూడవది బర్తిమయి మొదటిసారి కేకలు వేసినపుడు, యేసు ప్రత్యుత్తరమియ్యలేదు. బర్తమయి మొదటిసారి వేసిన కేకలను యేసు వినలేకపోయాడు అంటే అది సహజమే, ఒకవేళ ఆయన వినివుంటే, ఆయన స్పందించివుండేవాడు కాదు. ఇంకోమాటలో చెప్పాలంటే యేసు అతని విశ్వాసాన్ని పరీక్షించాడు అని చెప్పవచ్చు.

ఒకవేళ బర్తిమయి ఒక్కసారి మాత్రమే కేకవేసి ఊరుకున్నట్లయితే అతనను ఎప్పటికీ స్వస్థపడివుండేవాడు కాదు. కొన్ని సార్లు మన ప్రార్థనలకు జవాబురానప్పుడు మన విశ్వాసాన్ని సడలిపోనివ్వక పట్టుదలతో ప్రార్థించాలి. మన విశ్వాసం పరీక్షించబడుతున్నప్పుడు మనం ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులకు నిరుత్సాహ పడక విశ్వాసంలో స్థిరంగా వుండాలి.

## బర్తిమయి విశ్వాసానికి మరికొన్ని నిదర్శనాలు

తుదకు యేసు అతనిని తన దగ్గరికి రమ్మని చెప్పినప్పుడు, బర్తిమయి తన "బట్టను పారవేసి" అని బైబిలులో వ్రాయబడింది. ఆ రోజుల్లో గ్రుడ్డివారు తాము గ్రుడ్డివారము అని తెలుపుటకు ఒక ప్రత్యేకమైన వస్త్రం ధరించే వారేమో అని నేను అనుకుంటున్నాను. అదే నిజమైతే బహుశా బర్తిమయి యేసు పిచిలినపుడు ఇక మీ దట తాను గ్రుడ్డివాడిని అని తెలుపుకోవలసిన అవసరం ఉండదేమో అని భావించి తన బట్టను పారవేసి వునిండచ్చు. అదే అయివున్నట్లయితే అతని విశ్వాసానికి ఇది మరొక నిదర్శనం అని చెప్పవచ్చు.

ఇంకాపోతే అతను తన బట్టను పారవేసి "దిగ్గున లేచెను" అని బైబిలు చెబుతోంది. అతన తన కేదో మంచి జరగబోతోంది అన్న ఆశతో ఎంతో ఉద్వేగానికి లోనయ్యాడు అని చెప్పటానికి ఇది ఒక గుర్తు. స్వస్థతపట్ల విశ్వాసం కలిగిన ప్రజలు, తమ బాధ్యత కోసం దేవుణ్ని ప్రార్థిస్తున్నప్పుడు తాము స్వస్థతను పొందబోతున్నట్లు అశిస్తున్నారు కనుక, వారు ఎంతో ఉద్వేగానికి లోనవుతుంటారు

యేసు అతని ముందు నిలుచొని మరోసారి అతని విశ్వాసాన్ని పరీక్షించటం ఇక్కడ గమనించదగిన విషయం. ఆయన బర్తిమయిని ఏమి కావాలని అడిగినపుడు, అతను ఇచ్చిన జవాబును బట్టి, అతను యేసు తన గ్రుడ్డితనాన్ని బాగుచేస్తాడని విశ్వసించినట్లుగా తెలుస్తోంది.

చివరిగా యేసు అతని విశ్వాసమే అతనిని బాగుచేసెను అని చెప్పాడు. బర్తమయి తన విశ్వాసంతో స్వస్థతపొందిన వైనం చూస్తే, ఎవరైనా తమ విశ్వాసంతో స్వస్థతపొందుతారు అని తెలుస్తోంది, ఎందుకంటే దేవుడు, "పక్షపాతి కాడు".

## మరికొంత ధ్యానించుట కొరకు

బైబిలులోని నాలుగు సువార్త గ్రంథములలో యేసు చేసిన స్వస్థతల గురించి లిఖించబడ్డాయి. వాటిలో ఒక 21 స్వస్థతల జాబితాను ఇక్కడ పొందుపరుస్తున్నాను. వాస్తవంగా యేసు ఈ 21 మందిని కంటే ఇంకా ఎక్కువ మందినే స్వస్థపరిచాడు, కాని ఈ 21 మంది విషయములో ఒకొక్కరి అనారోగ్యము గురించి మరియు అతను లేక ఆమె ఏవిధంగా స్వస్థత నొందారు అన్నదాని గురించి మనకు ఇంకొంచెం వివరంగా తెలుసు.

ఈ క్రింది జాబితాను నేను రెండు వర్గాలుగా విభజించాను-అందులో కేవలం విశ్వాసం ద్వారా స్వస్థతపడిన వారు ఒక వర్గానికి చెందినవారైతే, మరియొక వర్గంవారు స్వస్థతా వరం ద్వారా స్వస్థతనొందినవారు. చాలా సందర్భాల్లో ప్రజలు తమ విశ్వాసం ద్వారా స్వస్థతనొందినప్పుడు, యేసు వారితో వారి స్వస్థతవిషయంగా ఎవ్వరికీ చెప్పక ఊరుకుండుమని చెప్పటం నేను గమనించాను. యేసును గురించి లేక సువార్తను గురించి ప్రకటించుట కొరకు ఆసందర్భాల్లో రోగులు స్వస్థపడలేదు కనుక ఇవి, "స్వస్థతావరములు" కావని ఇది తెలియజేస్తున్నది.

## స్వస్థతనొందుటకుగల కారణం విశ్వాసమని చెప్పబడిన సందర్భాలు

1. శతాధిపతి యొక్క దాసుడు (లేదా చిన్నవాడు): మత్తయి 8:5-13, లూకా 7:2-10 యేసు అతనితో "నీవు విశ్వసించు ప్రకారము నీకు అవునుగాక" అనిచెప్పెను.

2. ఇంటి కప్పునుండి క్రిందకు దింపబడిన పక్షవాయువుగల వ్యక్తి: మత్తయి9:2-8, మార్కు 2:3-11; లూకా 5:18-26, "వారి విశ్వాసము చూచి... ఇంటికి పొమ్మని" చెప్పెను.

3. యాయీరు కుమార్తె: మత్తయి9:18-26; మార్కు 5:22-43; లూకా 8:41-56, "భయపడవద్దు, నమ్మిక మాత్రం యుంచుము.... జరిగినది ఎవ్వనితోను చెప్పవద్దని వారి కాజ్ఞాపించెను."

4. **రక్తస్రావముగల స్త్రీ**: మత్తయి 9:20-22, మార్కు 5:25-34; లూకా 8:43-48 "నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను."

5. **ఇద్దరు గ్రుడ్డివారు**: మత్తయి 9:27-31 "మీ నమ్మికచొప్పున మీకు కలుగును గాక....ఇది ఎవరికిని తెలియకుండ చూచుకొనుడి."

6. **గ్రుడ్డివాడైన బర్తిమయి**: మార్కు 10:46-52, లూకా 18:35-43 "నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను"

7. **పదిమంది కుష్టురోగులు**: లూకా 17:12-19 "నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను"

8. **ప్రధాని కుమారుడు**: యోహాను 4:46-53 "ఆ మనుష్యుడు యేసు తనతో చెప్పిన మాట నమ్మెను".

ఆ తర్వాత నాలుగు సందర్భాలలో రోగియొక్క విశ్వాసం గురించి ప్రత్యేకముగా చెప్పబడలేదు, కాని అతని మాటలు లేక క్రియల ద్వార అది తెలియజేయబడింది. ఉదాహరణకు ఆ ఇద్దరు గ్రుడ్డివారు (క్రింది పదియవ సందర్భంలో చెప్పబడినవిధంగా) గ్రుడ్డివాడైన బర్తిమయి చేసినట్లుగా యేసు వారి ప్రక్కనుంచి వెళుతుండగా ఈ ఇద్దరు గ్రుడ్డివారు ఆయనను చూచి తమును కనికరించమని కేకలువేసిరి. తర్వాత నాలుగు ఉదాహరణలలో చెప్పబడిన రోగులు యేసు  కోసం వెతికారు, అది వారి విశ్వాసానికి తార్కాణం అని చెప్పవచ్చు. యేసు తాను స్వస్థపరచిన నలుగురిలో ముగ్గురితో వారికి ఏమిజరిగిందో ఎవ్వరికి చెప్పవద్దని ఆదేశించాడు. ఈ స్వస్థతలు "స్వస్థతావరం" వలన జరిగినవి కావని తెలియజేస్తున్నాయి.

9. **దేవుని చిత్తం తెలియని కుష్ఠరోగి**: మత్తయి 8:2-4; మార్కు 1:40-45; లూకా 5:12-14 ఆయన వారితో, "ఎవ్వరితో ఏమియు చెప్పకు సుమీ" అనెను.

10. **ఇద్దరు గ్రుడ్డివారు** (బహుశ వారిలో ఒకరు బర్తిమయి అయివుంటాడు): మత్తయి 20:30-34 "వారు, ప్రభువా మమ్మును కరుణింపుమని బిగ్గరగా కేకవేసిరి!"

11. **చెవిటి మూగ వ్యక్తి**: మార్కు 7:32-36 "ఇది ఎవరితోను చెప్పవద్దని వారి కాజ్ఞాపించెను"

12 **ఒక గ్రుడ్డివాడు**: మార్కు 8:22-26 "నీవు ఊరిలోనికి వెళ్ళవద్దని చెప్పెను"

తమ విశ్వాసం ద్వార స్వస్థపడిన ఈ చివరి ఇద్దరు వ్యక్తుల విషయములో వాస్తవంగా వారు స్వస్థపడ్డారు అనటం కన్నా దయ్యములనుండి విడుదలపొందారు అని చెప్పాలి. అయితే యేసు వారి విడుదల విషయములో సహకరించిన వారి విశ్వాసాన్ని ప్రశంసించాడు.

13. **మూర్ఛరోగి అయిన కుమారుడు**: మత్తయి 17:14-18; మార్కు 9:17-27; లూకా 9:38-42 యేసు, "నమ్మువానికి సమస్తమును సాధ్యమే" అని అతనితో చెప్పెను" అతడు వెంటనే ఆ కుఱ్ఱాడి తండ్రి "నమ్ముచున్నాను నాకు అపనమ్మకముండకుండ సహాయముచేయుము" అని చెప్పెను.

14. **సురోఫెనికయ వంశస్థురాలైన ఒక స్త్రీ కుమార్తె**: మత్తయి 15:22-28; మార్కు 7:25-30 "అమ్మ, నీ విశ్వాసము గొప్పది, నీవు కోరినట్టే నీకు అవును గాక" అని చెప్పెను.

## ప్రజలు "స్వస్థతావరముల" ద్వార స్వస్థతనొందిన కొన్ని సందర్భాలు

ఈ చివరి ఏడు మంది స్వస్థతావరం ద్వారా స్వస్థతనొందిన వారు, అయితే మొదటి మూడు సందర్భాలను మనం గమనిస్తే రోగి స్వస్థపడకముందు యేసు ఇచ్చిన ఒక ప్రత్యేకమైన ఆదేశానికి లోబడవలసి వుంటుంది అని గమనించవచ్చు. ఈ సందర్భాల్లో యేసు ఒక్కరికి కూడా తాను స్వస్థతనొందినట్లు ఎవ్వరికీ చెప్పవద్దని చెప్పలేదు. మరియు ఈ సందర్భాల్లోని రోగులు ఎవ్వరూ కూడా యేసును వెతికినట్లుగా చెప్పబడలేదు.

15. **ఊచ చెయ్యి గలవాడు**: మత్తయి 12:9-13; మార్కు 3:1-5; లూకా 6:6-10 యేసు అతనితో "నీవు లేచి మధ్యను నిలువుము....నీ చెయ్యి చాపుము" అని చెప్పెను.

16. **బేతెస్థకొలను వద్దవున్న మనిషి**: యోహాను 5:2-9 "నీవు లేచి నీ పరుపెత్తుకొని నడువుము" అనిచెప్పెను.

17. **పుట్టుగ్రుడ్డియైన ఒక మనుష్యుడు**: యోహాను 9:1-38 "నీవు సిలోయము కోనేటికి వెళ్ళి అందులో కడుగుకొనుము"

18. **పేతురు అత్త**: మత్తయి 8:14-15; మార్కు 1:30-31; లూకా 4:38-39

19. **18 సం॥నుండి వంగిన నడుముతోవున్న స్త్రీ** లూకా 13:11-16

20. **జలోదర రోగముగలవాడు**: లూకా 14:2-4

21. **ప్రధాన యాజకుని దాసుడు**: లూకా 22:50-51

పైన చెప్పబడిన ఇరవైఒక్క ఉదాహరణలలో ఒక్క వ్యక్తి కూడా **కేవలం** మరో వ్యక్తి విశ్వాసంతో స్వస్థపొందిన సందర్భాలు లేకపోవటం గమనించండి. ఈ నాలుగు సందర్భాల్లో ఒక వ్యక్తి మరో వ్యక్తి విశ్వాసంతో స్వస్థతపడటం జరిగిందంటే అది కేవలం పిల్లల విషయంలో జరిగింది, వారు తమ తల్లిదండ్రుల విశ్వాసం ద్వారా స్వస్థతపడతూవచ్చారు (1,3,8,13 మరియు14 ఉదాహరణలను చూడుము).

1 మరియు 2 సందర్భాల్లో చెప్పబడిన శతాధిపతి దాసుడుని మరియు ఇంటి కప్పు నుండి దింపబడిన పక్షవాయువుగల వ్యక్తిని ఈ విషయములో మినహాయించవచ్చు. శతాధిపతి దాసుని విషయములో దాసుడు అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం పేయిస్ (pais), ఈ పదం మత్తయి 17:18లో "చిన్నవాడుగా" తర్జుమా చేయబడింది. "ఆ గడియనుండి ఆ **చిన్నవాడు** స్వస్థతనొందెను" (మత్తయి 17:18).

ఒకవేళ ఆ శతాధిపతి దాసుడు అతని కుమారుడు కాకపోయినట్లయితే అతని దాసుడు ఒక యవనస్థుడైవుంటాడు. కనుక, ఆ శతాధిపతి ఆ కుర్రవాడి పట్ల బాధ్యతగల సంరక్షుడై ఒక తల్లిదండ్రులు తమ బిడ్డల తరఫున చేసినట్లుగా అతని తరఫున విశ్వాసమును పెంపొందించుకొని వుంటాడు.

ఇంటి కప్పునుండి క్రిందికి దింపబడిన పక్షవాయువుగల వ్యక్తి గురించి ఆలోచిస్తే, ఆ వ్యక్తి కూడా విశ్వాసం కలిగివుంటాడు అని చెప్పవచ్చు లేకపోతే తనని ఇంటికప్పునుండి క్రిందికి దించుటకు తన స్నేహితులను అనుమతించివుండేవాడు కాదు. కనుక అతను **కేవలం** తన స్నేహితుల విశ్వాసం ద్వారా మాత్రమే స్వసత్థపడలేదు.

ఇదంతా ఏమి సూచిస్తున్నదంటే ఒక రోగి విశ్వాసం కలిగియుండని పక్షంలో మరొక వ్యక్తి విశ్వాసం అతను స్వస్థపడటానికి సహాయపడదు, అది అసాధ్యం. అవును, ఒక వ్యక్తి రోగియైన మరొక వ్యక్తి అనుమతితో అతని స్వస్థతకోసం ప్రార్థించవచ్చు అయితే ఆ రోగియొక్క అవిశ్వాసం అతని కొరకు ప్రార్థిస్తున్న వ్యక్తియొక్క విశ్వాసాన్ని నిరర్థకము చేస్తున్నది.

మన పిల్లలు వారు ఒక వయస్సు వచ్చువరకు మన విశ్వాసం ద్వారా స్వస్థనొందుతారు, అయితే వారు ఒక వయస్సు వచ్చాక, వారు తమ విశ్వాసమును ఆధారం చేసుకొని తమ స్వస్థతను పొందాలని దేవుడు ఆశిస్తున్నారు.

దేవుడు అనుగ్రహించు స్వస్థత విషయములో మీ విశ్వాసాన్ని బలపరచుకొనుటకు పైన చెప్పబడిన ప్రతి ఉదాహరణలను మీ బైబిళ్ళలో చదివి బాగుగా వాటి గురించి ధ్యానించాలని కోరుతున్నాను.

## సత్వతాభిషేకం

యేసు ఈ లోకంలో పరిచర్య చేస్నున్నప్పుడు స్పర్శనీయమైన పొందాడు అన్నది తెలుసుకోవటం అవశ్యం. అనగా ఆయన కొన్ని సందర్భాల్లో తన స్వస్థతాభిషేకం తన శరీరం వదలి బయటకి వెళ్తున్న అనుభూతిని పొందాడు. అంతేకాక మరికొన్ని సందర్భాల్లో రోగముతో ఉన్న వ్యక్తి స్వస్థతపొందుతున్నప్పుడు ఆ అభిషేకం తన శరీరంలోకి వెళ్తున్న అనుభూతిని

నిజంగానే పొందాడు. ఉదాహరణకు లూకా 6:19లో "ప్రభావము ఆయనలోనుండి బయలు దేరి అందరిని స్వస్థపరచుచుండెను గనుక జనసమూహమంతయు ఆయనను ముట్టవలెనని యత్నముచేసెను"

వాస్తవంగా స్వస్థతాభిషేం ఆయన వస్త్రములలో కూడా నిండిపోయివుంది, కనుక ఎవ్రైన రోగులు ఆయన శరీరమును తాకినపుడు స్వస్థతాభిషేకం వారి లోనికి ప్రవహిస్తూవుంది. ఈ విషయాన్ని మనం మార్కు 6:56లో చూస్తాం:

> గ్రామములలోను పట్టణములలోను పల్లెటూళ్ళలోను ఆయన యెక్కడెక్కడ ప్రవేశించెనో అక్కడి జనులు రోగులను సంతవీధులలో ఉంచి, వారిని ఆయన వస్త్రపుచెంగు మాత్రము ముట్టనిమ్మని ఆయనను వేడుకొనుచుండిరి. ఆయనను ముట్టిన వారందరు స్వస్థతనొందిరి (మార్కు 6:56).

(మార్కు5:25-34)లో చెప్పబడిన రక్తస్రావంగల స్త్రీ తాను స్వస్థతపడగలననే నమ్మకంతో ఆయన వస్త్రపుచెంగును తాకి స్వస్థతపడింది.

ఈ స్పర్శనీయమైన స్వస్థతాభిషేకం యేసు మాత్రమే పొందలేదు, ఆయనతోపాటు పౌలు కూడా తన పరిచర్య తర్వాత రోజుల్లో ఈ అభిషేకం పొందాడు:

> దేవుడు పౌలుచేత విశేషమైన అద్భుతములను చేయించెను. అతని శరీరమునకు తగిలిన చేతి గుడ్డలైనను నడికట్లయినను రోగులయొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను, దయ్యములు కూడ వదలి పోయెను (అపొ 19:11-12).

పౌలు శరీరం తాకిన ఏ వస్త్రమైన ఈ స్పర్శనీయమైన స్వస్తతాభిషేకముతో నింపబడుతుంది, దీనిని బట్టి వస్త్రములు స్వస్థత శక్తిని తమ ద్వార ప్రవహింపచేయగల వాహకములని

రుజువైంది!

దేవుడు యేసు మరియు పౌలు రోజులనుంచి మారలేదు ఆయన ఎప్పటికీ మారని దేవుడు కనుక నేడు ఆయన సేవకుల్లో కొందరిని, యేసు మరియు పౌలును అభిషేకించినట్లుగా అదే స్వస్థతాభిషేకంతో దీవించినట్లయితే మనం ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. ఈ వరాలు సేవలో ప్రారంభదశలో ఉన్నవారికి ఇవ్వబడవు కాని ఇవి ఎవరైతే నీతిమంతులుగా నిరూపించబడ్డారో మరియు తమ సేవలో నిస్వార్థంగా ఉంటూవస్తున్నారో వారికి అనుగ్రహించబడుతాయి.

